# ఏపీపీఎస్సీ గ్రూప్-2 స్క్రీనింగ్ టెస్ట్ మోడల్ పేపర్

**సమయం: 2 గంటల 30 నిమిషాలు** **మొత్తం ప్రశ్నలు: 150** **గరిష్ఠ మార్కులు: 150**

**1.** 2016 నోబెల్ బహుమతుల గురించి కిందివాటిలో సరికానిది?

ఎ) అర్థశాస్త్రం – కాంట్రాక్ట్ థియరీ

బి) వైద్యరంగం – టోపోలజీ

సి) రసాయనశాస్త్రం – మాలిక్యులర్ సూక్ష్మ యంత్రాల అభివృద్ధి

డి) డేవిడ్ థౌలస్, బెర్నార్డ్ ఫెరింగా, మైఖేల్ కోస్టెర్లిట్జ్ – భౌతికశాస్త్రం

1) ఎ, బి 2) బి, సి 3) ఎ, సి 4) బి, డి

**2.** కిందివాటిలో ఎం.ఎస్. సుబ్బులక్ష్మి అందుకోని అవార్డు ఏది?

1) పద్మశ్రీ

2) రామన్ మెగసెసే

3) భారతరత్న

4) యునెస్కో అంతర్జాతీయ మండలిలో గౌరవ సభ్యత్వం

**3.** ఇటీవల సెయింట్ హుడ్ హోదా పొందిన మదర్ థెరిసా ఎప్పుడు భారత పౌరసత్వం పొందారు?

1) 1948 2) 1950 3) 1979 4) 1997

**4.** భారతీయ శాస్త్రాల ప్రకారం కిందివాటిలో ఏ నదికి పుష్కర ఉత్సవాలు నిర్వహించరు?

1) నర్మద 2) తపతి

3) మహానది 4) ప్రాణహిత

**5.** 2016, ఆగస్టు 7న 75వ క్విట్ ఇండియా వార్షికోత్సవాలు జరిగాయి. అయితే 1942 ఆగస్టు 7న అర్ధరాత్రి బొంబాయిలోని గౌలాలియా ట్యాంకు మైదానంలో క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభం సందర్భంగా జెండా ఎగురవేసింది ఎవరు?

1) అనిబిసెంట్ 2) మేడమ్ కామా

3) సరోజినీ నాయుడు 4) అరుణా అసఫ్ అలీ

**6.** ప్రపంచ జూనియర్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ – 2016ను ఎక్కడ నిర్వహించారు?

1) బ్రెజిల్ 2) రష్యా 3) జార్జియా 4) జపాన్

**7.** చెల్లింపులను సత్వరం చేయడానికి కొత్తగా అమల్లోకి వచ్చిన వ్యవస్థ UPI దేన్ని రూపొందించింది?

1) RTGS 2) NEFT 3) TDS 4) NPCI

**8.** నవతేజ్ సర్నా ఇటీవల ఏ దేశంలో భారత రాయబారిగా నియమితులయ్యారు?

1) అమెరికా 2) రష్యా 3) చైనా 4) ఫ్రాన్స్

**9.** 2016 అక్టోబరులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 7 జిల్లాల్లోని 245 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించింది. కిందివాటిలో కరవు పరిధిలో లేని జిల్లా?

1) నెల్లూరు 2) ప్రకాశం

3) శ్రీకాకుళం 4) విజయనగరం



R-12,13,14-1-17

**10.** పరంపరాగత్ కృషి వికాస యోజన దేనికి సంబంధించింది?

1) సేంద్రీయ ఎరువుల ప్రోత్సాహం

2) రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడం

3) గ్రామీణ వ్యవసాయానికి పరపతిని కల్పించడం

4) పైవన్నీ

**11.** కిందివాటిలో మేకిన్ ఇండియాలో భాగంగా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన యుద్ధనౌక ఏది?

1) అనిర్వేష్ 2) తార్ముగ్లీ 3) కర్ణ 4) కద్మత్

**12.** ఇటీవల ఆంధ్రప్రదేశ్‌కు ప్రకటించిన ప్రత్యేక ప్యాకేజి ప్రకారం ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ లోటును 5 ఏళ్ల పాటు కేంద్రం భరించాలని నిర్ణయించింది. ఇందుకోసం కేంద్రం ఎన్ని కోట్ల రూపాయలు చెల్లించనుంది?

1) 22,113 2) 3,979 3) 24,126 4) 16,010

**13.** 2016 నోబెల్ వైద్య పురస్కార గ్రహీతను గుర్తించండి.

1) డేవిడ్ థౌలెస్ 2) డంకన్ హాల్డేన్

3) మైఖేల్ కోస్టెర్లిట్జ్ 4) యోషినోరి ఓహ్సుమి

**14.** స్వయం ప్రభ అనేది?

1) టీవీ ప్రసారాల ద్వారా విద్య నేర్పేది

2) పట్టణ ప్రాంతాల్లో సొంత ఇంటి కల నెరవేర్చేది

3) చేతివృత్తుల వారికి నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చేది

4) డ్వాక్రా మహిళలకు రుణాలు అందించేది

**15.** కిందివాటిలో సరికానిది గుర్తించండి.

ఎ) ఇటీవల అమెరికా తపాలా బిళ్లపై 'దసరా' పండుగ చోటు సంపాదించింది.

బి) కొత్తగా రూపొందించిన రూ. 500 నోటుపై గోవా చర్చిని ముద్రించారు.

సి) ఇండియాలోని మొదటి డిజిటల్ గ్రామానికి HDFC సహకారం అందించింది.

డి) ఇటీవల చెన్నైని వణికించిన తుపానుకి ఆ పేరు పెట్టింది 'ఓమన్'.

1) ఎ, బి, సి 2) ఎ, సి, డి

3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

**16.** ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ – 2016 విజేత మాగ్నస్ కార్ల్‌సన్ ఎవరిని ఓడించి టైటిల్ నెగ్గాడు?

1) కర్జాకిన్ – రష్యా

2) విశ్వనాథ్ ఆనంద్ – ఇండియా

3) పాల్ ఆండ్రియా – ఆస్ట్రేలియా

4) జేమ్స్ వాట్సన్ – స్పెయిన్

**17.** 2015 మే 9న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన సామాజిక పథకాల్లో లేనిది ఏది?

1) ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన 2) ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన

3) ప్రధానమంత్రి గ్రామీణ బీమా యోజన 4) అటల్ పెన్షన్ యోజన

**18.** 2011 లెక్కల ప్రకారం జనాభా పెరుగుదల వృద్ధిరేటు విషయంలో కిందివాటిలో భిన్నమైంది ఏది?

1) మేఘాలయ 2) బిహార్ 3) దాద్రానగర్ హవేలి 4) నాగాలాండ్

**19.** 47వ దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని మనోజ్ కుమార్‌కు ప్రకటించారు. ఆయనకు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

1) మనోజ్ కుమార్ ముద్దు పేరు 'మిస్టర్ భారత్'.

2) ఆయన స్వీయ దర్శకత్వంలో ఉపకార్ చిత్రం రూపొందింది.

3) దేశభక్తి చిత్రాలకు మనోజ్ కుమార్ ప్రసిద్ధి చెందారు.

4) పైవన్నీ సరైనవే

**20.** నీతి ఆయోగ్ అభివృద్ధి అజెండా ప్రకారం నీతి ఆయోగ్ ఉప కమిటీ హేతుబద్ధీకరించిన కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల్లో అత్యంత కీలకమైనవి ఎన్ని?

1) 28 2) 20 3) 6 4) 2

**21.** ఇండియన్ ప్రీమియర్ లీగ్ తొమ్మిదో అంచెలో విజేతగా నిలిచిన జట్టు ఏది?

1) బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్ 2) సన్ రైజర్స్ హైదరాబాద్

3) ముంబయి ఇండియన్స్ 4) దిల్లీ డేర్ డెవిల్స్

**22.** జాతీయ వైమానిక దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహిస్తారు?

1) ఆగస్టు 8 2) సెప్టెంబరు 8 3) అక్టోబరు 8 4) నవంబరు 8

**23.** ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (CRDA) కమిషనర్‌గా నియమితులైంది ఎవరు?

1) శ్రీకాంత్ 2) శ్రీధర్

3) రవిచంద్ర 4) ఆరోగ్యరాజ్ సాల్మన్

**24.** కిందివాటిలో 2015, డిసెంబరు 17న పారిశుద్ధ్యాన్ని మానవ విశిష్ట హక్కుగా గుర్తిస్తూ తీర్మానాన్ని ఆమోదించిన సభ ఏది?

1) లోక్‌సభ 2) రాజ్యసభ

3) ఏపీ శాసనసభ 4) యు.ఎన్.ఒ. సర్వ ప్రతినిధి సభ

**25.** ట్విట్టర్ ప్రారంభమై పదేళ్లు పూర్తయ్యింది. దీని ప్రధాన కార్యాలయం శాన్‌ఫ్రాన్సిస్కోలో ఉంది. అయితే ట్విట్టర్ అధికారిక పేరైన 'ల్యారీ పేజ్' కిందివాటిలో ఏ పేరును సూచిస్తుంది?

1) పక్షి 2) జంతువు 3) క్రీడాకారుడు 4) శాస్త్రవేత్త

**26.** కిందివారిలో దేశంలోని తొలి మహిళా యుద్ధ విమాన పైలట్లు ఎవరు?

ఎ) అవని చతుర్వేది బి) భావనా కాంత్ సి) చైతన్య జైన్ డి) మోహనా సింగ్

1) ఎ, బి, సి 2) ఎ, సి, డి 3) బి, సి, డి 4) ఎ, బి, డి

**27.** దక్షిణ మధ్య రైల్వే జోన్ ప్రారంభమై 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా వేడుకలను నిర్వహించింది. ఇది 1966లో 9వ జోన్‌గా ఏర్పడింది. కిందివాటిలో ఏ రాష్ట్రం ఈ జోన్ పరిధిలోకి రాదు?

1) తమిళనాడు 2) కర్ణాటక 3) ఒడిశా 4) మధ్యప్రదేశ్

**28.** ఇటీవల అంబేడ్కర్ 125వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆయన స్థాపించిన 'అఖిల భారత నిమ్న జాతుల సమాఖ్య' పార్టీ 1952 సాధారణ ఎన్నికల్లో పోటీ చేసింది. ఆంధ్ర ప్రాంతం నుంచి ఈ పార్టీ తరపున పోటీచేసి అసెంబ్లీకి ఎన్నికైంది ఎవరు?

ఎ) అప్పల స్వామి బి) వేమయ్య సి) ఎం.ఆర్. కృష్ణ డి) విజయ భారతి

1) ఎ, బి 2) బి, సి 3) సి, డి 4) ఎ, డి

**29.** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దత్తత తీసుకున్న గ్రామం ఏది?

1) లంబసింగి 2) మోరి 3) పేరుపాలెం 4) పెదలబుడు

**30.** 2017 ను 'మైత్రీ సంవత్సరంగా' జరుపుకునేందుకు ఇటీవల ఏ రెండు దేశాల విదేశాంగ శాఖల మధ్య ఒప్పందం కుదిరింది?

1) భారత్ – బంగ్లాదేశ్ 2) భారత్ – రష్యా
3) భారత్ – అమెరికా 4) భారత్ – వియత్నాం

**31.** ఇటీవల యు.ఎన్.ఒ. నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో ఎవరి చిత్రలేఖనానికి తృతీయ గౌరవ పురస్కారం లభించింది?

1) పింగళి చైతన్య 2) అంజలి చంద్రశేఖర్
3) అఖిల్ శర్మ 4) సుదర్శన్ పట్నాయక్

**32.** 61వ ఫిలింఫేర్ పురస్కారాల ప్రదానోత్సవం ముంబయిలో నిర్వహించారు. దీనిలో ఉత్తమ చిత్రంగా ఎంపికైంది ఏది?

1) బాజీరావ్ మస్తానీ 2) బాహుబలి 3) పీకూ 4) భజరంగీ భాయీజాన్

**33.** నవంబరు 26న దేశమంతటా తొలి రాజ్యాంగ దినోత్సవం జరుపుకున్నాం. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ గౌరవ సూచకంగా ఏ దేశ విశ్వవిద్యాలయంలో ప్రత్యేకంగా దీనిపై ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు?

1) ఆస్ట్రేలియా 2) స్విట్జర్లాండ్ 3) బెల్జియం 4) మంగోలియా

**34.** ఇటీవల అంతర రాష్ట్ర మండలి 11వ సమావేశాన్ని న్యూదిల్లీలో నిర్వహించారు. అయితే దీనికి ముందు సమావేశం ఏ సంవత్సరంలో జరిగింది?

1) 1990 2) 2010 3) 2006 4) 2015

**35.** 2016, అక్టోబరులో 3వ ప్రపంచ 'ఆవాస సదస్సు' ఈక్వెడార్‌లోని క్విటోలో నిర్వహించారు. దీనికి సంబంధించి కిందివాటిలో సరైనవి?

ఎ) ఈ సదస్సును యు.ఎన్.ఒ. నిర్వహిస్తుంది.

బి) మొదటి ప్రపంచ ఆవాస సదస్సు ఇస్తాంబుల్‌లో నిర్వహించారు.

సి) ప్రతి 20 ఏళ్లకు ఒకసారి ఈ సదస్సులను నిర్వహిస్తున్నారు.

1) ఎ, బి 2) బి, సి 3) ఎ, సి 4) అన్నీ

**36.** ప్రధానమంత్రి కృషి సించాయి యోజన కింద దేశ వ్యాప్తంగా ప్రభుత్వం గుర్తించిన 99 సాగునీటి ప్రాజెక్టుల్లో తొలిదశలో ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపిక చేసిన ప్రాజెక్టు?

1) ముసురుమిల్లి 2) తారకరామ 3) తోటపల్లి 4) అన్నీ

**37.** భారతరత్న అవార్డు గ్రహీతల్లో 'మకరంద్' కలం పేరిట పద్యాలు రాసిందెవరు?

1) ఎ.బి. వాజ్‌పేయి 2) సర్దార్ వల్లభాయ్ పటేల్
3) డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ 4) మదన్ మోహన్ మాలవీయ

**38.** 2016 మేలో పనామాలోని నల్లధన అక్రమ లావాదేవీల గురించి కన్సార్టియం ఆఫ్ ఇన్వెస్టిగేషన్ జర్నలిస్ట్ (ICIJ) బయట పెట్టింది. ICIJ ను 1997లో 60 దేశాలకు చెందిన 160 మంది రిపోర్టర్లతో కలిసి ఏర్పాటు చేశారు. అయితే ఈ కన్సార్టియంతో మన దేశం నుంచి ఏ పత్రికకు సంబంధం ఉంది?

1) ది హిందూ 2) ఇండియన్ ఎక్స్‌ప్రెస్ 3) దక్కన్ క్రానికల్ 4) హాన్స్ ఇండియా

**39.** రెండో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా 2016, జూన్ 21న 191 దేశాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏ ప్రదేశం/ దేశంలో నిర్వహించిన ఉత్సవాల్లో పాల్గొన్నారు?

1) నాగ్‌పూర్ 2) దక్షిణాఫ్రికా 3) చండీగఢ్ 4) అమెరికా

**40.** 31వ ఒలింపిక్స్‌లో కొత్తగా ప్రవేశపెట్టిన రగ్బీలో స్వర్ణం గెలుచుకున్న దేశం?

1) అమెరికా 2) ఇంగ్లండ్ 3) ఫిజీ 4) బ్రెజిల్

**41.** ఇటీవల ఏ ఆగ్నేయాసియా దేశం 50 ఏళ్ల తర్వాత ఏర్పడిన తొలి ప్రజాస్వామ్య ప్రభుత్వంగా రికార్డుల్లోకెక్కింది?

1) థాయిలాండ్ 2) మయన్మార్ 3) కంపూచియా 4) వియత్నాం

**42.** హాజీ అలీ దర్గా, శని సింగనాపూర్ ఆలయం లాంటి ప్రార్థనా స్థలాల్లోకి మహిళలకు ప్రవేశం కోసం ఉద్యమిస్తున్న 'భూమాత బ్రిగేడ్' సంస్థ ఎవరి ఆధ్వర్యంలో నడుస్తోంది?

1) దేవిక 2) శ్రద్ధాశర్మ 3) తృప్తి దేశాయ్ 4) నైనాదాస్

**43.** 2013లో మొదలైన ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ 2017, జనవరి 1న మరోసారి నిర్వహించారు. ఇందులో పి.వి. సింధు ఏ జట్టుకు నేతృత్వం వహించింది?

1) హైదరాబాద్ హంటర్స్ 2) ముంబయి రాకెట్స్

3) బెంగుళూరు బ్లాస్టర్స్ 4) చెన్నై స్మాషర్స్

**44.** ఇటీవల మరణించిన తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత నివాసం వార్తల్లోకి వచ్చింది. దాని పేరేంటి?

1) పోయెస్ గార్డెన్ 2) టెర్రస్ గార్డెన్

3) అమ్మ గార్డెన్ 4) జయ గార్డెన్

**45.** సాధారణంగా అమెరికా అధ్యక్ష చివరి దశ ఎన్నికలు ఏ రోజు నిర్వహిస్తారు?

1) అక్టోబరు రెండో మంగళవారం

2) నవంబరు రెండో మంగళవారం

3) నవంబరు తొలి మంగళవారం

4) అక్టోబరు మూడో మంగళవారం

**46.** యు.ఎన్.ఒ. కొత్త సెక్రటరీ జనరల్‌గా పోర్చుగల్ మాజీ ప్రధాని ఆంటోనియో గుటెరస్ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల మరణించిన యు.ఎన్.ఒ. మాజీ సెక్రటరీ జనరల్ ఎవరు?

1) కోఫి అన్నన్ 2) బౌత్రోస్ ఘలీ

3) యుథాంట్ 4) బాన్ కీ మూన్

**47.** ఇటీవల రూపొందించిన భారతదేశ తొలి ఖండాంతర క్షిపణి అగ్ని – 5లో కింది ఏ ప్రత్యేక వ్యవస్థ ఉంది?

1) LIGO 2) LEMOA 3) GSLV 4) RINS

**48.** ప్రపంచ బ్యాంకు నివేదిక – 2013 ప్రకారం ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో నిరుపేదలు భారత్‌లో ఉన్నారు. అయితే అంతర్జాతీయ దారిద్ర్య రేఖకు ప్రమాణంగా రోజుకు ఎన్ని డాలర్ల ఆదాయాన్ని నిర్ధారించారు?

1) 2.1 డాలర్లు 2) 1.90 డాలర్లు 3) 2.9 డాలర్లు 4) 3.21 డాలర్లు

**49.** కిందివాటిలో జికా వైరస్ వల్ల కలిగే వ్యాధి?

1) మైక్రోసెఫాలీ 2) రిండర్ పెస్ట్ 3) గాలికుంటు వ్యాధి 4) మలేరియా

**50.** తొలిసారిగా ఆర్.బి.ఐ. మెజంతా రంగులో ముద్రించిన రూ.2000 నోటుపై వెనుకవైపు మంగళ్‌యాన్ చిహ్నం, స్వచ్ఛ భారత్ లోగో ఉన్నాయి. ఈ నోటుకు సంబంధించి కిందివాటిలో ఏది నిజం?

1) కుడివైపు 6 గీతలు 2) ఎడమ వైపు 5 గీతలు

3) కుడివైపు 7 గీతలు, ఎడమ వైపు 7 గీతలు 4) ఏదీకాదు

**51.** **ప్రతిపాదన (A):** ప్రావిన్సుల్లో స్వయంప్రతిపత్తిని ప్రవేశపెట్టినప్పటికీ, భారత ప్రభుత్వ చట్టం – 1935 కొన్ని అంశాల్లో ప్రావిన్సులపై ఉన్న కేంద్ర ప్రభుత్వ నియంత్రణను ఇంకా అలాగే కొనసాగేలా చేసింది.

**హేతువు (R):** గవర్నర్ కొన్ని అంశాల్లో తన సొంత వివేచనతో ప్రవర్తించాల్సి ఉంటుంది. వాటిని ఆయన మంత్రిమండలి సలహా లేకుండా గవర్నర్ జనరల్ నియంత్రణ, దిశానిర్దేశంతో నిర్వర్తించాలి.

1) A , R రెండూ విడివిడిగా సరైనవి. A కి R సరైన వివరణ.

2) A , R రెండూ విడివిడిగా సరైనవి. కానీ A కి R సరైన వివరణ కాదు.

3) A సరైంది. కానీ R తప్పు.

4) A తప్పు. కానీ R సరైంది.

**52.** ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలకు మధ్య సమ ప్రాధాన్యం ఉందని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు చెప్పింది?

1) గోలక్‌నాథ్ వర్సెస్ పంజాబ్ రాష్ట్రం
2) బెనర్జీ వర్సెస్ పశ్చిమ్ బంగ
3) మినర్వా మిల్స్ కేసు
4) కేశవానంద భారతి కేసు

**53.** ఆదేశిక సూత్రాల కంటే ప్రాథమిక హక్కులకే ప్రాధాన్యం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు చెప్పింది?

1) కామేశ్వర్ సింగ్ వర్సెస్ బిహార్
2) బెరుబరి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా
3) S.R. బొమ్మై
4) ఏదీకాదు

**54.** కిందివాటిలో సరికాని జత ఏది?

1) ప్రకరణ 15: సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులకు ప్రత్యేక నిబంధనలు.

2) ప్రకరణ 22: నివారక నిర్బంధ రక్షణలు.

3) ప్రకరణ 20: ద్వంద్వ శిక్ష నుంచి రక్షణ.

4) ప్రకరణ 16: రాజ్య ఆధీనంలోని ఉద్యోగాల్లో మహిళలకు అనుకూలంగా వివక్ష.

**55.** కిందివాటిలో ఏ హక్కును డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ భారత రాజ్యాంగానికి 'గుండె, ఆత్మ'గా భావించారు?

1) వాక్ స్వాతంత్ర్య హక్కు
2) రాజ్యాంగ పరిహార హక్కు
3) సమానత్వపు హక్కు
4) మత స్వాతంత్ర్యపు హక్కు

**56.** **ప్రతిపాదన (A):** 1946 నాటి రాజ్యాంగ నిర్మాణ సభ సార్వత్రిక వయోజన ఓటు ఆధారంగా ఎన్నికవలేదు.

**హేతువు (R):** కేబినెట్ మిషన్ ప్రణాళిక ద్వారా రూపొందించిన పథకానికి లోబడి రాజ్యాంగ నిర్మాణసభ ఏర్పడింది.

1) A , R రెండూ విడివిడిగా సరైనవి. A కి R సరైన వివరణ.

2) A , R రెండూ విడివిడిగా సరైనవి. కానీ A కి R సరైన వివరణ కాదు.

3) A సరైంది. కానీ R తప్పు.

4) A తప్పు. కానీ R సరైంది.

**57.** కిందివాటిలో ప్రాథమిక విధులకు సంబంధించి సరికానిది ఏది?

1) ప్రాథమిక విధులకు న్యాయ సంరక్షణ ఉంటుంది.

2) ప్రాథమిక విధులు కేవలం పౌరులకు మాత్రమే వర్తిస్తాయి.

3) కొన్ని ప్రాథమిక విధులు నైతిక పరమైన బాధ్యతలను పేర్కొంటున్నాయి.

4) కొన్ని ప్రాథమిక విధులు పౌర బాధ్యతలను పేర్కొంటున్నాయి.

**58.** సహజీకృత పౌరసత్వానికి సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

1) ఈ విధానంలో పౌరసత్వం పొందాలంటే రాజ్యాంగం గుర్తించిన భాషల్లో ఒక దానిలో ప్రావీణ్యం ఉండాలి.

2) కనీసం పదేళ్లు భారత్‌లో స్థిర నివాసం కలిగి ఉండాలి.

3) అంతకు ముందు ఉన్న విదేశీ పౌరసత్వాన్ని వదులుకోవాల్సిన అవసరం లేదు.

4) సత్ప్రవర్తన కలిగి ఉండాలి.

**59.** కిందివాటిలో సరికానిది ఏది?

1) థార్ కమిషన్ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును తిరస్కరించింది.

2) J.V.P. కమిటీ రాష్ట్రాల పునర్ నిర్మాణాన్ని వాయిదా వేయాలని, ఇందుకు ఆంధ్ర ప్రాంతాన్ని మినహాయించాలని నివేదించింది.

3) ఆంధ్ర రాష్ట్ర విధి విధానాలను నిర్ణయించడానికి వాంఛూ కమిటీ ఏర్పాటైంది.

4) ఫజల్ అలీ కమిషన్ 'ఒక భాష, ఒక రాష్ట్రం' అనే డిమాండ్‌ను అంగీకరించింది.

**60.** కిందివాటిలో ఏ చట్టం భారతదేశంలో బ్రిటిష్ పాలనకు పునాది వేసింది?

1) రెగ్యులేటింగ్ చట్టం – 1773 2) పిట్స్ ఇండియా చట్టం – 1784

3) భారత కౌన్సిళ్ల చట్టం – 1861 4) భారత కౌన్సిళ్ల చట్టం – 1892

**61.** రాజ్యాంగం ప్రకారం భారతదేశ 'సార్వభౌమాధికారం, సమగ్రత' ప్రయోజనం కోసం ఏ హక్కుపై సహేతుక పరిమితి విధించవచ్చు?

1) భారత దేశ భూభాగం అంతటా యథేచ్ఛగా చలించే హక్కు.

2) వాక్, భావ ప్రకటన స్వేచ్ఛ.

3) భారత భూభాగంలో ఏదైనా భాగంలో స్థిరపడే, నివాసమేర్పరచుకునే హక్కు.

4) ఏదైనా వృత్తి, వ్యాపారం లేదా వర్తకం చేపట్టే హక్కు.

**62.** **ప్రతిపాదన (A):** భారత రాజ్యాంగం న్యాయవ్యవస్థ సర్వోన్నతను గుర్తించింది.

**హేతువు (R):** ప్రాథమిక హక్కులపై విధించే పరిమితులు, వాటి సహేతుకతకు వేటిని కలిగి ఉండాలి అనే ప్రశ్నలను న్యాయస్థానం నిర్ణయిస్తుంది.

1) A , R లు రెండూ సరైనవి కాదు.

2) A తప్పు. కానీ R సరైంది.

3) A , R రెండూ విడివిడిగా సరైనవే. కానీ A కి R సరైన వివరణ కాదు.

4) A , R రెండూ విడివిడిగా సరైనవే. A కి R సరైన వివరణ.

**63.** రాజ్యాంగ ప్రకరణ 352 కింద అత్యవసర పరిస్థితిని ప్రకటించినప్పుడు, కింది ఏ ప్రకరణల్లో ఇమిడి ఉన్న ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం భారత రాష్ట్రపతికి లేదు?

1) 20, 21 2) 19, 20 3) 21, 22 4) 19, 21

**64.** 86వ రాజ్యాంగ సవరణ కిందివాటిలో దేనికి సంబంధించింది?

1) ఇటీవల ఏర్పడిన రాష్ట్రాలకు మరిన్ని పార్లమెంట్ సీట్ల కేటాయింపు.

2) పంచాయతీరాజ్ సంస్థల్లో మహిళలకు 30% పదవుల రిజర్వేషన్.

3) 6 నుంచి 14 ఏళ్ల మధ్య వయసున్న పిల్లలందరికీ ఉచిత, నిర్బంధ విద్యకు సంబంధించిన ప్రకరణ 21 (A) ను చేర్చడం.

4) ప్రభుత్వ ఉద్యోగాల్లో వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్‌ను కొనసాగించడం.

**65.** కింది వ్యాఖ్యల్లో ఏది సరైంది కాదు?

1) జీవనోపాధి హక్కు జీవిత హక్కులో ఒక అంతర్భాగం.

2) ప్రకరణ 21లో సహజ న్యాయం ఇమిడి ఉంది.

3) జీవిత హక్కు, ఆరోగ్య హక్కుతో కలుపుకుని ఉంటుంది.

4) విదేశాలకు వెళ్లే హక్కు ప్రకరణ 21 కింద ఒక ప్రాథమిక హక్కు కాదు.

**66.** కింది వివరణల్లో సరైంది ఏది?

రాష్ట్రపతి భారత రాజ్యాంగంలోని ప్రకరణ 352 కింద అత్యవసర పరిస్థితిని ఎప్పుడు ప్రకటించరు?

1) భారతదేశ భద్రతకు ముప్పు పొంచి ఉందని ఆయన అభిప్రాయపడినప్పుడు

2) అలాంటి ఒక తీర్మానాన్ని ప్రకటించమని ప్రధానమంత్రి రాష్ట్రపతికి సలహా ఇచ్చినప్పుడు

3) పార్లమెంట్ ఒక తీర్మానాన్ని ఆమోదించినప్పుడు

4) కేబినెట్ లిఖిత పూర్వక నిర్ణయాన్ని రాష్ట్రపతికి తెలిపినప్పుడు

**67.** భారత రాజ్యాంగంలోని 112వ అధికరణ దేని గురించి తెలియజేస్తుంది?

1) పార్లమెంట్‌లోని రెండు సభల సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయడం.

2) ఏ రాష్ట్రంలోనైనా శాంతి భద్రతలు లోపించినప్పుడు అక్కడ రాష్ట్రపతి పాలనను విధించడం.

3) వార్షిక ఆర్థిక నివేదికను తయారు చేయడం.

4) భారత రాష్ట్రపతి ఏదైనా రాష్ట్రానికి గవర్నర్‌ను నియమించడం.

**68.** **ప్రతిపాదన (A):** భారత రాజ్యాంగానికి ఆధారం భారత ప్రజలు.

**కారణం (R):** భారత రాజ్యాంగ ప్రవేశిక 'భారత ప్రజలమైన మేము' అనే వాక్యంతో ప్రారంభం అవుతుంది కాబట్టి.

1) A, R రెండూ ఒప్పు. A కి R సరైన వివరణ.

2) A, R రెండు ఒప్పు. కానీ A కి R సరైన వివరణ కాదు.

3) A ఒప్పు, R తప్పు.

4) A తప్పు, R ఒప్పు.

**69.** "భారతదేశం దేశీయ, విదేశీ విషయాల్లో స్వతంత్రంగా వ్యవహరిస్తుంది, ఏ శక్తికీ లొంగదు." అనే అంశాన్ని తెలిపే పదం?

1) సామ్యవాద 2) లౌకిక 3) గణతంత్ర 4) సర్వసత్తాక

**70.** ఒక పంచాయతీ పదవీ కాలం పూర్తి కాకముందే రద్దయినప్పుడు దాని స్థానంలో కొత్తగా ఏర్పాటైన పంచాయతీ ఎంత కాలం కొనసాగుతుంది?

1) ఆ పంచాయతీ తొలి సమావేశం జరిగిన రోజు నుంచి ఏడాదికి మించకుండా

2) పాత పంచాయతీ రద్దు కాకపోయి ఉంటే అది పదవిలో ఎంతకాలం కొనసాగేదో, అప్పటి వరకు కొత్తగా ఏర్పాటైన పంచాయతీ కూడా కొనసాగుతుంది

3) గవర్నర్ అభీష్టం పొందినంత కాలం

4) రాష్ట్ర శాసనసభ ఆ పంచాయతీ కొనసాగేందుకు అనుమతించినంత కాలం

**71.** కిందివాటిలో ఆస్తి హక్కుకు సంబంధించి సరికానిది?

1) ఆస్తి హక్కును 1978 కి పూర్వం ఆర్టికల్ – 31 వివరిస్తుంది.

2) 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల నుంచి తొలగించారు.

3) ఆస్తి హక్కు ప్రస్తుతం చట్టబద్ధమైన హక్కు మాత్రమే.

4) ఆస్తి హక్కును ప్రస్తుతం 321(ఎ) అధికరణలో చేర్చారు.

**72.** **ప్రతిపాదన (A):** ప్రస్తుతం ప్రాథమిక హక్కులు – 6.

**కారణం (R):** మత స్వాతంత్ర్య హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు.

1) A, R లు రెండూ ఒప్పు. A కి R సరైన వివరణ.

2) A ఒప్పు, R తప్పు. A కి R సరైన వివరణ కాదు.

3) A ఒప్పు, R ఒప్పు.

4) A తప్పు కానీ R ఒప్పు.

**73.** **కథనం – 1:** 73, 74వ రాజ్యాంగ సవరణల స్ఫూర్తితో కొనసాగుతున్న, పూర్తి అధికారం కల్పించిన, ఎన్నికైన స్థానిక ప్రభుత్వం ద్వారా సేవల అందజేతకు సంబంధించిన పూర్తి వికేంద్రీకరణ అనేది బాధ్యతాయుత ప్రభుత్వానికి అవసరం.

**కథనం – 2:** రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థల ఆర్థిక, పరిపాలనా సామర్థ్యాన్ని పటిష్ఠం చేయడానికి, వాటికి తగిన వనరులు, అధికారాలను అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలి.

1) రెండు కథనాలు విడివిడిగా సరైనవి. కథనం – 2 కథనం – 1 కి సరైన వివరణ.

2) రెండు కథనాలు విడివిడిగా సరైనవి. కానీ కథనం – 2 కథనం – 1 కి సరైన వివరణ కాదు.

3) కథనం – 1 సరైంది. కానీ కథనం – 2 తప్పు.

4) కథనం – 1 తప్పు. కానీ కథనం – 2 సరైంది.

**74.** కింది వాక్యాలను పరిశీలించండి.

ఎ) ఆర్టికల్ – 25 మతపరమైన పన్నులపై నిషేధం

బి) ఆర్టికల్ – 27 వ్యక్తిగత మత స్వాతంత్ర్యపు హక్కు

1) ఎ ఒప్పు, బి తప్పు. 2) ఎ తప్పు, బి ఒప్పు.

3) ఎ, బి లు రెండూ ఒప్పు. 4) ఎ, బి రెండూ తప్పు.

**75.** **ప్రతిపాదన (A):** ప్రాథమిక హక్కులను కుదించే చట్టాలను రాజ్యం రూపొందించదు.

**కారణం (R):** అలా చేస్తే అవి 3వ భాగంలోని ప్రాథమిక హక్కులను అతిక్రమించినందువల్ల రద్దవుతాయి.

1) A ఒప్పు, R ఒప్పు.

2) A ఒప్పు, R తప్పు.

3) A, R ఒప్పు. A కి R సరైన వివరణ కాదు.

4) A, R ఒప్పు. A కి R సరైన వివరణ.

**76.** కిందివాటిలో ప్రాథమిక హక్కుల గురించి సరైన వాక్యాలు?

ఎ) ప్రాథమిక హక్కులను రాజ్యాంగం ద్వారా కల్పించినప్పటికీ వీటికి న్యాయస్థానాల రక్షణ లేదు.

బి) భారత ప్రజల పరిపూర్ణ అభివృద్ధికి అవసరమైన స్వేచ్ఛలను భారత రాజ్యాంగం ప్రాథమిక హక్కుల రూపంలో ప్రసాదించింది.

సి) ప్రాథమిక హక్కులను అమెరికా రాజ్యాంగ స్ఫూర్తితో రూపొందించారు.

డి) మన రాజ్యాంగంలో 3వ భాగంలోని నిబంధనలు 12 నుంచి 35 వరకు ప్రాథమిక హక్కుల గురించి వివరిస్తాయి.

1) ఎ, బి మాత్రమే సరైనవి 2) బి మాత్రమే సరైనది

3) బి, సి, డి సరైనవి 4) ఎ, బి, సి, డి అన్నీ సరైనవే

**77.** **ప్రతిపాదన (A):** పరిశ్రమల నిర్వహణ యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలి. దీన్ని 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 1976 లో మన రాజ్యాంగంలో చేర్చారు.

**హేతువు (R):** భారతదేశంలో సహకార సంఘాలను నెలకొల్పడానికి ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. దీని కోసం మన్మోహన్ ప్రభుత్వం 2012లో 97వ రాజ్యాంగ సవరణ చేసింది.

1) A సరైంది, R సరైంది కాదు.

2) A సరికాదు R సరైంది.

3) A, R విడివిడిగా సరైనవి కానీ, A కి R సరైన వివరణ కాదు.

4) A, R విడివిడిగా సరైనవి కానీ, A కి R సరైన వివరణ.

**78.** ప్రాథమిక హక్కుల భాగాన్ని భారత రాజ్యాంగం 'అంతరాత్మ లేదా వివేకం' గా వర్ణించినవారు?

1) జవహర్‌లాల్ నెహ్రూ 2) బి.ఆర్. అంబేడ్కర్

3) హెచ్.జె. లాస్కీ 4) జాన్ ఆస్టిన్

**79.** కిందివాటిలో ప్రధానమంత్రి విధి కానిది ఏది?

1) మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాలన్నీ రాష్ట్రపతికి తెలియజేయాలి.

2) రాజ్య వ్యవహారాల పరిపాలనకు సంబంధించిన సమాచారాన్ని రాష్ట్రపతికి అందజేయాలి.

3) కేబినెట్ సమావేశం అజెండాను రాష్ట్రపతి ఆమోదం కోసం సమర్పించాలి.

4) రాష్ట్రపతి కోరిన ఏ విషయాన్నైనా మంత్రిమండలి పరిశీలనకు సమర్పించాలి.

**80.** 'గణతంత్ర రాజ్యం' అనే భావనను భారత రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి గ్రహించారు?

1) అమెరికా 2) ఫ్రెంచ్ 3) రష్యా 4) జర్మనీ

**81.** కింది వాక్యాలను పరిశీలించండి.

ఎ) భారత రాజ్యాంగ ప్రవేశికకు 1976లో 44వ రాజ్యాంగ సవరణ చేశారు.

బి) 1936లో రాజ్యాంగ ప్రవేశికను సవరించినప్పుడు.. సామ్యవాద, లౌకిక పదాలను మాత్రమే చేర్చారు.

సి) నేటి వరకు ఒకే ఒకసారి రాజ్యాంగ ప్రవేశికను సవరించారు.

డి) ఆదేశ సూత్రాల్లా రాజ్యాంగ ప్రవేశికకు న్యాయ రక్షణ లేదు.

1) ఎ, బి సరైనవి 2) ఎ, బి, సి సరైనవి

3) సి, డి మాత్రమే సరైనవి 4) అన్నీ సరైనవే

**82.** కిందివాటిని జతపరచండి.

| ప్రవేశిక వర్ణన | వర్ణించిన వారు |
|---|---|
| 1) Identity card of constitution | ఎ) ఠాకూర్ దాస్ |
| 2) Key note of the constitution | బి) సుప్రీంకోర్టు |
| 3) Key to the constitution | సి) నానీ ఫాల్కీ వాలా |
| 4) Yard stick of the constitution | డి) బార్కర్ |

1) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి 2) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి

3) 1-ఎ, 2-సి, 3-డి, 4-బి 4) 1-సి, 2-డి, 3-బి, 4-ఎ

www.eenadupratibha.net

**83.** కింది వాక్యాలను పరిశీలించండి.

ఎ) రాజ్యాంగ ప్రవేశికను 'రాజ్యాంగ ఆత్మ' అని అంబేద్కర్ వర్ణించారు.

బి) రాజ్యాంగ ప్రవేశికలో పేర్కొన్న అంశాలు రాజ్యాంగ తత్వాన్ని తెలియజేస్తాయి.

1) ఎ సరైంది, బి సరైంది కాదు. 2) ఎ సరైంది కాదు, బి సరైంది.

3) ఎ, బి సరైనవి. 4) ఎ, బి సరైనవి కాదు.

**84.** రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్ తెలిపే అంశం...

1) నగరపాలక సంస్థల ఏర్పాటు 2) పంచాయతీ రాజ్ సంస్థలు

3) ప్రముఖుల జీతభత్యాలు 4) భారతదేశ భూభాగాలు

**85.** కింది వేటిని మన రాజ్యాంగంలో సమాఖ్య లక్షణాలకు ఉదాహరణగా పేర్కొనవచ్చు?

ఎ) లిఖిత రాజ్యాంగం

బి) కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార విభజన

సి) ద్విసభా విధానం

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) సి మాత్రమే 4) ఎ, బి, సి

**86.** కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) లోక్‌పాల్ ఛైర్మన్, సభ్యుల పదవీకాలం అయిదేళ్లు లేదా 70 సంవత్సరాల వయసు.

బి) ఛైర్మన్, సభ్యుల పదవీ కాలం పూర్తయిన తర్వాత రాష్ట్రపతి విశ్వాసం ఉంటే వారిని మళ్లీ నియమించవచ్చు.

సి) ఛైర్‌పర్సన్ లేదా సభ్యులుగా పనిచేసిన వ్యక్తులు పదవీ విరమణ అనంతరం అయిదేళ్ల పాటు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులు; పార్లమెంట్, శాసనసభ సభ్యత్వానికి జరిగే ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులు.

1) ఎ, బి 2) బి, సి 3) ఎ, సి 4) బి మాత్రమే

**87.** కింది వివరణల్లో సరికానిది ఏది?

1) మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని బహిరంగ ప్రకటన ద్వారా గవర్నర్ నిర్ధారిస్తారు.

2) మెట్రోపాలిటన్ ప్రాంతం అంటే 8 లక్షలు, అంతకంటే ఎక్కువ జనాభా ఉన్న ప్రాంతం అని అర్థం.

3) మెట్రోపాలిటన్ ప్రాంతంలో ఒకటి కంటే ఎక్కువ జిల్లాలు ఉండవచ్చు.

4) మెట్రోపాలిటన్ ప్రాంతం రెండు లేదా అంతకంటే ఎక్కువ మున్సిపాలిటీలు లేదా పంచాయతీలు లేదా ఇతర ఆనుకుని ఉన్న ప్రాంతాలను కలిగి ఉండవచ్చు.

**88.** కింది వ్యాఖ్యలను పరిశీలించండి.

ఎ) పట్టణ ప్రాంతంలో పురపాలక సేవలను ఒక పారిశ్రామిక సంస్థ సమకూరుస్తున్నప్పటికీ 74వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం ఆ ప్రాంతంలో మున్సిపాలిటీని తప్పనిసరిగా ఏర్పాటుచేయాలి.

బి) మూడు లక్షలు లేదా అంతకంటే ఎక్కువ జనాభా ఉన్న మున్సిపాలిటీలు, వాటి ప్రాదేశిక ప్రాంతంలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ వార్డులు కలిసి వార్డు కమిటీలను ఏర్పాటు చేయడం తప్పనిసరి.

పై వ్యాఖ్యల్లో ఏది/ఏవి సరైనవి?

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే

3) ఎ, బి రెండూ సరైనవి 4) ఎ, బి రెండూ సరికాదు

www.eenadupratibha.net

**89.** కింది వ్యాఖ్యలను పరిశీలించండి.

ఎ) రాష్ట్ర జాబితాలో పొందుపరచిన ఏదైనా అంశంపై పార్లమెంట్ చట్టం చేయాలనుకున్నప్పుడు, దానికోసం పార్లమెంట్ ఉభయసభలు ఒక తీర్మానాన్ని ఆమోదించాలి.

బి) పైన పేర్కొన్న విధంగా ఆమోదించిన తీర్మానాన్ని ఏడాదికి మించి కూడా పొడిగించవచ్చు.

పై వ్యాఖ్యల్లో ఏది/ ఏవి సరైనవి?

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) ఎ, బి 4) ఎ, బి రెండూ సరికాదు

**90.** కింది వివరణలను పరిశీలించండి.

ఎ) లోక్‌సభ స్పీకర్ జీతభత్యాలను భారత సంచిత నిధి ద్వారా చెల్లిస్తారు.

బి) అధికార హోదాల క్రమంలో లోక్‌సభ స్పీకర్ ప్రధానమంత్రిని మినహాయించి ఇతర కేంద్ర కేబినెట్ మంత్రుల కంటే అధికస్థాయిని కలిగి ఉంటారు.

పై వివరణల్లో ఏది / ఏవి నిజం?

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే

3) ఎ, బి 4) ఎ, బి రెండూ సరికాదు

**91.** భారత రాజ్యాంగంలోని ఏ ప్రకరణ షెడ్యూల్డ్ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల పరిపాలన కోసం ఒక ప్రత్యేక పాలనా వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలుపుతోంది?

1) ప్రకరణ 242 2) ప్రకరణ 244 3) ప్రకరణ 246 4) ప్రకరణ 248

**92.** కింది వివరణల్లో ఆర్థిక అత్యవసర పరిస్థితికి సంబంధించి ఏది సరైంది?

ఎ) ఆర్థిక అత్యవసర పరిస్థితిని పార్లమెంటు రెండు సభలు నెలలోపు ఆమోదించాలి.

బి) పార్లమెంటు రెండు సభల ఆమోదం పొందిన తర్వాత ఆర్థిక అత్యవసర పరిస్థితి ఆరు నెలల పాటు చెల్లుబాటు అవుతుంది.

సి) ఆర్థిక అత్యవసర పరిస్థితి కాలంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులతోసహా ఏ ప్రభుత్వ అధికారి వేతనాన్నైనా తగ్గించవచ్చు.

డి) ఆర్థిక అత్యవసర పరిస్థితి కాలంలో కేంద్ర కార్యనిర్వాహక ప్రాధికారాన్ని ఏ రాష్ట్రానికైనా విత్తపరమైన ఆస్తులకు సంబంధించిన కొన్ని నియమాలను పాటించాలని ఆదేశాలు జారీ చేసేందుకు విస్తరిస్తారు.

1) ఎ, బి, సి, డి 2) ఎ, డి 3) సి, డి 4) సి మాత్రమే

**93.** **నిశ్చిత వాక్యం (A):** ఆదేశిక సూత్రాలకు న్యాయ సంరక్షణ లేకపోవడం వల్ల వాటిని అమలు చేయమని ప్రజలు న్యాయస్థానాలను ఆశ్రయించలేరు.

**హేతువు (R):** రాజకీయ, ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పడం కోసం రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలను పొందుపరిచారు.

1) A, R రెండూ అవాస్తవాలే, A కి R సరైన వివరణ.

2) A, R రెండూ విడివిడిగా వాస్తవాలే, A కి R సరైన వివరణ కాదు.

3) A వాస్తవం, R అవాస్తవం.

4) A అవాస్తవం, R వాస్తవం.

**94.** ప్రాథమిక విధుల అమలు ఉల్లంఘనకు సంబంధించి భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఏది?

1) సర్దార్ స్వరణ్‌సింగ్ కమిటీ

2) జస్టిస్ జె.ఎస్. వర్మ కమిటీ

3) జె.బి. కృపలానీ కమిటీ

4) సర్దార్ వల్లభాయ్ పటేల్ కమిటీ

**95.** సమాఖ్య విధానాన్ని కింది ఏ వ్యాఖ్యానం సమర్థిస్తుంది?

1) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పాలనాపరమైన విభజన ఉండదు.

2) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం ఒకదానికొకటి సహకరించుకోవడం.

3) కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం నియంత్రించడం.

4) ప్రభుత్వ నిర్వహణ మొత్తం కోర్టుల ఆధీనంలో ఉండదు.

**96.** **ప్రతిపాదన (A):** న్యాయ సమీక్ష అనే ప్రక్రియ రాజ్యాంగం ద్వారా మంజూరు కాని అధికార వినియోగాన్ని కార్యనిర్వాహక, శాసన వ్యవస్థ చేపట్టకుండా నిరోధిస్తుంది.

**హేతువు (R):** రాజ్యాంగ ప్రకరణ 13 న్యాయ సమీక్ష అధికారానికి మూలం.

1) A, R రెండూ విడివిడిగా సరికాదు. A కి R సరైన వివరణ.

2) A , R రెండూ విడివిడిగా సరైనవి, A కి R సరైన వివరణ.

3) A సరైంది. కానీ R తప్పు.

4) A తప్పు. కానీ R సరైంది.

**97.** కింది జాబితాలను సరిగా జతపరచండి.

| | |
|---|---|
| 1) హెబియస్ కార్పస్ | ఎ) వ్యక్తిని శారీరకంగా హాజరుపరచమని ఆదేశం |
| 2) సెర్షియోరరి | బి) ప్రభుత్వ అధికారికి అతడి విధిని నిర్వహించమని ఆదేశం |
| 3) మాండమస్ | సి) ఒక వ్యక్తి క్లెయిమ్ చట్టబద్ధతను విచారించేందుకు ప్రొసీడింగ్ |
| 4) కో-వారంటో | డి) దిగువ స్థాయి న్యాయస్థానం లేదా న్యాయ సంస్థ దాని పరిధిని అతిక్రమించకుండా జారీ చేసే ఆదేశం |

1) 1-ఎ, 2-డి, 3-సి, 4-బి
2) 1-డి, 2-ఎ, 3-సి, 4-బి
3) 1-డి, 2-ఎ, 3-బి, 4-సి
4) 1-ఎ, 2-డి, 3-బి, 4-సి

**98.** భారత రాజ్యాంగంలో న్యాయ సమీక్ష భావన..

1) ప్రత్యక్షంగా ప్రస్తావించారు, కానీ వివరించలేదు.

2) ప్రత్యక్షంగా ప్రస్తావించలేదు, వివరించలేదు.

3) పరోక్షంగా ప్రస్తావించారు, వివరించారు.

4) పరోక్షంగా ప్రస్తావించలేదు, వివరించారు.

**99.** కిందివాటిలో సరికాని జతను గుర్తించండి.

1) బహుమతిపై పన్ను విధించే చట్టం – 1958
2) సంపదపై పన్ను – 1957
3) వృద్ధాప్య పెన్షన్ చట్టం – 1995
4) జాతీయ ఆహారభద్రత చట్టం – 2012

**100.** కింది ఏ కేసులో 'ఆదేశిక సూత్రాలు ప్రాథమిక హక్కుల కంటే ఉన్నతమైనవి' అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది?

1) శంకరీ ప్రసాద్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా

2) మినర్వా మిల్స్ కేసు Vs యూనియన్ ఆఫ్ ఇండియా

3) జెనిట్ కోలెమన్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా

4) ఇంద్ర సాహ్ని Vs యూనియన్ ఆఫ్ ఇండియా

**101.** ఆమ్ ఆద్మీ బీమా యోజన ఎవరికి సాంఘిక భద్రతను అందిస్తుంది?

1) గ్రామీణ ప్రాంతంలోని మొత్తం శ్రామికులకు

2) పట్టణాల్లోని మొత్తం శ్రామికులకు

3) గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని శ్రామికులకు

4) గ్రామీణ ప్రాంతాల్లో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న, భూమిలేని పేదలకు

**102.** ఇప్పటివరకు అనుకున్న లక్ష్యం కంటే ఎక్కువ వృద్ధిని సాధించిన ప్రణాళికలు?

1) 1, 2, 3, 4, 5 2) 6, 7, 8, 9, 10 3) 1, 5, 6, 7, 8 4) 1, 2, 10, 11, 12

**103.** కిందివాటిని జతపరచండి.

1) IRCI ఎ) 1990

2) IDBI బి) 1971

3) EXIM సి) 1982

4) SIDBI డి) 1964

1) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ 2) 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

3) 1-సి, 2-బి, 3-డి, 4-ఎ 4) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ

**104.** కిందివాటిలో తప్పుగా ఉన్న ప్రవచనం ఏది?

1) 8వ ప్రణాళిక నుంచి సూచనాత్మక ప్రణాళికను అమలు చేశారు.

2) CAPRT ను పారిశ్రామిక వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రవేశపెట్టారు.

3) భూమి లేని పేదలకు 100 రోజులు పని కల్పించే పథకం RLEGP.

4) పైవేవీ సరైనవి కాదు.

**105.** కిందివాటిని వరుస క్రమంలో అమర్చండి.

ఎ) IRDP బి) 20 సూత్రాల కార్యక్రమం

సి) CDP డి) NREGP

1) ఎ, బి, సి, డి 2) బి, డి, సి, ఎ 3) సి, బి, ఎ, డి 4) సి, ఎ, బి, డి

**106.** కిందివాటిలో సరైన ప్రవచనం?

ఎ) 12వ ప్రణాళికలో సేవారంగం వృద్ధి రేటు లక్ష్యం 9.1%.

బి) 11వ ప్రణాళికలో శక్తి వనరుల వాడకాన్ని 20% పెంచడం.

సి) 10వ ప్రణాళిక సాధించిన వృద్ధి రేటు 8.0%.

డి) 9వ ప్రణాళిక గ్రామీణాభివృద్ధి.

1) ఎ, బి, సి, డి 2) ఎ, సి, డి 3) ఎ, బి, సి 4) బి, సి, డి

**107.** కిందివాటిలో తప్పుగా ఉన్న దాన్ని గుర్తించండి.

1) VAMBAY – 2001

2) JGSY – 1999

3) జవహర్ రోజ్‌గార్ యోజన – 1989

4) సాక్షర భారత్ – 2015

**108.** ప్రతిపాదన **(A):** జనాభాలో పనిచేయగల వయసు ఉన్నవారి వాటా పెరగడం కారణంగా ఆర్థిక వృద్ధి పెరగడాన్ని 'జనాభా సంబంధ ప్రయోజనం' అంటారు.

**కారణం (R):** ఉపాధి కల్పించని ఆర్థిక వృద్ధి సామాజిక అశాంతికి దారి తీస్తుంది.

1) A, R రెండూ సరైనవే. A కు R సరైన వివరణ.

2) A ఒప్పు, కానీ R తప్పు.

3) A, R రెండూ సరైనవే. A కు R సరైన వివరణ కాదు.

4) A తప్పు, కానీ R ఒప్పు.

**109.** కిందివాటిలో సరికానిది ఏది?

1) రెండో ప్రణాళికలో 480 ఒప్పందాలు చేసుకున్నాం.

2) CDP పథకం ప్రవేశపెట్టడానికి సహాయం చేసిన విదేశీ సంస్థ ఫోర్డ్ ఫౌండేషన్.

3) ప్లానింగ్ కమిషన్ – కోల్‌కతా

4) మొదటి ప్రణాళిక అంచనా వ్యయం – రూ. 2069 కోట్లు

**110.** కిందివాటిలో శక్తికి తక్కువ ప్రాధాన్యం ఇచ్చిన ప్రణాళిక?

1) 2వ 2) 6వ 3) 3వ 4) 4వ

**111.** ఆర్థిక మాంద్య పరిస్థితి (1929 – 39) వల్ల బాగా నష్టపోయిన భారతదేశ పంట?

1) నీలిమందు 2) పత్తి 3) జనపనార 4) తేయాకు

**112.** జమీందారీ విధానం జమీందారులను గ్రామీణాధికారులుగా మారిస్తే రైత్వారీ విధానం రైతులను ప్రభుత్వం నుంచి వేరు చేసింది – అని పేర్కొన్నవారు?

1) కారల్ మార్క్స్ 2) కారన్ వాలీస్ 3) సెటన్‌కార్ 4) అలీస్ థోర్నర్

**113.** కింది అంశాలను జతపరచండి.

1) హాసిల్ ఎ) అంచనా ఆదాయం

2) జరిబానా బి) వసూలైన ఆదాయం

3) ముహసిలానా సి) భూమి కొలత రుసుము

4) జమ డి) శిస్తు వసూలు అధికారులకు చెల్లించే రుసుము

1) 1-ఎ, 2-డి, 3-సి, 4-బి 2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి

3) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి 4) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ

**114.** మధ్యయుగ ఆర్థిక వ్యవస్థను భూస్వామ్య ఆర్థిక వ్యవస్థ అని పేర్కొన్న తొలి భారతదేశ చరిత్రకారుడు?

1) ఇర్ఫాన్ హబీబ్ 2) హర్బన్స్ ముఖియా

3) ఆర్.ఎస్. శర్మ 4) రొమిలా థాపర్

**115.** అక్బర్ శిస్తు విధించడానికి అనుసరించిన పద్ధతి?

1) దస్ సాలీ 2) జరీబ్ 3) బందోబస్త్ 4) జబ్తి

**116.** రాజపుత్ర యుగంలో మధ్య ఆసియా, భారత్ మధ్య వ్యాపారానికి ప్రధాన కేంద్రం?

1) సూరత్ 2) బమానా 3) సిరాజ్ 4) కాలికట్

**117.** ఆంగ్లేయుల ఆర్థిక విధానం 'గంగ ఒడ్డున ఉన్న సంపదనంతా పీల్చేసి థేమ్స్ ఒడ్డున కక్కే స్పాంజి లాంటిది' అని వ్యాఖ్యానించింది?

1) బుకానన్ 2) సుమలివాన్

3) విలియం హంటర్ 4) హెచ్. హెచ్. విల్సన్

**118.** కిందివాటిలో సరికాని అంశాన్ని పేర్కొనండి.

1) కారన్ వాలీస్ 1793లో శాశ్వత భూమి శిస్తు విధానాన్ని ప్రవేశపెట్టారు.

2) రైత్వారీ విధానాన్ని తొలిసారిగా బారామత్ ప్రాంతంలో అమలు చేశారు.

3) మహల్వారీ విధానాన్ని వారన్ హేస్టింగ్స్ ప్రవేశపెట్టారు.

4) భారతదేశంలో కేవలం 19 శాతం భూభాగంలోనే జమీందారీ పద్ధతి అమలైంది.

**119.** చేనేత పనివాళ్ల ఎముకల్లో భారత మైదాన సీమలు తెల్లబారాయి అన్నవారు?

1) కారన్ వాలీస్ 2) విలియం బెంటింక్

3) కార్ల్ మార్క్స్ 4) కాలిన్ క్లార్క్

**120.** 1901 – 39 మధ్య భారత వ్యవసాయ ఉత్పాదకత ఎంత శాతం మేర తగ్గిపోయింది?

1) 12% 2) 13% 3) 14% 4) 27%

**121.** విజయనగర కాలంలో ఆర్థిక సంవత్సరం ఏ కార్యక్రమంతో ప్రారంభమయ్యేది?

1) ఏరువాక 2) మహర్నవమి 3) చైత్రమాసం తొలి రోజు 4) ఉగాది

**122.** పట్టణీకరణకు స్వర్ణయుగంగా పేరొందిన కాలం?

1) రాజపుత్ర యుగం 2) ఢిల్లీ సుల్తాన్ యుగం

3) మొగల్ యుగం 4) ఆంగ్లేయుల యుగం

**123.** 1934లో భారత ఎగుమతుల విలువ (రూ.కోట్లలో)

1) 15 2) 358 3) 758 4) 578

**124.** ఆంగ్లేయుల పాలనలో నగర పరిశ్రమలు నాశనం కావడానికి మూడు కారణాలు వివరించినవారు ఎవరు?

1) ఆర్.సి. దత్ 2) దాదాభాయ్ నౌరోజీ

3) డి.ఆర్. గాడ్గిల్ 4) ఇర్ఫాన్ హబీబ్

**125.** ఏ మొగల్ చక్రవర్తి కాలంలో ఖలీసా భూములు $\frac{1}{5}$వ వంతు ఉన్నాయి?

1) అక్బర్ 2) జహంగీర్

3) షాజహాన్ 4) ఔరంగజేబు

**126.** గనుల చట్టం – 1951 ప్రకారం, కింది అంశాల్లో సరికానిది ఏది?

1) 50 లేదా అంతకు మించిన సంఖ్యలో కార్మికులు పనిచేస్తే వారికి భోజనం చేయడానికి, విశ్రాంతి తీసుకోవడానికి వసతులు కల్పించాలి.

2) 150 మందికి మించి కార్మికులు పని చేస్తున్నప్పుడు వారికి ప్రథమ చికిత్స గదులను ఏర్పాటు చేయాలి.

3) 500 మంది లేదా అంతకు మించి కార్మికులు ఉంటే వారికి ఒక సంక్షేమ అధికారిని నియమించాలి.

4) పైవన్నీ సరైనవే

**127.** కిందివాటిని జతపరచండి.

1) మెటర్నిటీ బెనిఫిట్ చట్టం ఎ) 1948

2) కనీస వేతనాల చట్టం బి) 1972

3) ది పేమెంట్ గ్రాట్యుటీ చట్టం సి) 1948

4) ఫ్యాక్టరీ చట్టం డి) 1961

1) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి
2) 1-ఎ, 2-సి, 3-డి, 4-బి
3) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ

**128.** రెండో జాతీయ కార్మిక కమిషన్ ఛైర్మన్ రవీంద్ర వర్మ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో లేని అంశం?

1) గ్రామీణ ప్రాంతాల్లో చిన్న తరహా పరిశ్రమలు, వ్యవసాయ ఆధార పరిశ్రమలు అభివృద్ధి చేయాలి.

2) కార్మికుల నైపుణ్యాల వృద్ధికి శిక్షణ ఇవ్వాలి.

3) యాజమాన్యంలో కార్మికులను భాగస్వాములు చేసేందుకు చర్యలు తీసుకోవాలి.

4) యజమాన్యాలు కార్మికులకు ఉచిత జీవిత బీమాను కల్పించాలి.

**129.** 'వృత్తులవారీ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది. సాధారణంగా ఆర్థిక పురోగతికి వృత్తులవారీ వ్యవస్థలోని మార్పులతో సంబంధం ఉంటుంది' అని చెప్పిన ఆర్థికవేత్త?

1) ఎ.జి.బి. ఫిషర్
2) కాలిన్ క్లార్క్
3) జె.ఎం. కీన్స్
4) జాన్ ఆడమ్స్

**130.** 2011 జనాభా లెక్కల ప్రకారం అత్యధికంగా పని భాగస్వామ్యపు రేటు ఉన్న రాష్ట్రం?

1) హిమాచల్‌ప్రదేశ్
2) ఆంధ్రప్రదేశ్
3) ఉత్తర్ ప్రదేశ్
4) అరుణాచల్‌ప్రదేశ్

**131.** ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన – 2015 పథకం ముఖ్య ఉద్దేశం?

1) 35 ఏళ్ల లోపు వయసున్న యువతను వివిధ రంగాల్లో నిపుణులుగా తీర్చిదిద్దడం.

2) 30 ఏళ్ల లోపు వయసున్న ఎస్సీ, ఎస్టీ కులాల వారిని పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి సహకారం అందించడం.

3) 16 నుంచి 20 ఏళ్ల విద్యార్థులకు శాస్త్రీయ విజ్ఞానం కల్పించడం.

4) 25 ఏళ్లలోపు యువతకు ఉపకార వేతనాలు అందించడం.

**132.** హరిత విప్లవాన్ని భారతదేశంలో ప్రవేశపెట్టడం వల్ల సంతులిత ప్రాంతీయాభివృద్ధి జరగలేదు. దీనికి కారణం ఏమిటి?

1) నీటి కొరత ఉన్న భూముల్లో అమలు చేయలేదు.

2) కరవు ప్రాంతాలు, అనుత్పాదక కమతాలు ఎక్కువగా ఉండటం వల్ల అన్ని ప్రాంతాల్లో అమలు చేయలేదు.

3) పంజాబ్, హరియాణా, ఉత్తర్ ప్రదేశ్ లాంటి కొన్ని రాష్ట్రాల్లో మాత్రమే ప్రవేశ పెట్టడం.

4) పైవన్నీ సరైనవే

**133.** అవస్థాపనా సౌకర్యాల అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?

1) పంజాబ్ 2) కేరళ 3) హరియాణా 4) గుజరాత్

**134.** హరిత విప్లవం ప్రభావంతో అత్యధిక దిగుబడిని సాధించిన పంట ఏది?

1) వరి 2) చెరకు 3) గోధుమ 4) పొగాకు

**135.** కేంద్ర నిధుల పంపిణీకి కేంద్ర ప్రభుత్వం నియమించిన రఘురాం రాజన్ కమిటీ సిఫారసుల ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్థానం?

1) అత్యంత వెనుకబడిన రాష్ట్రం　　2) అభివృద్ధిలో వెనుకబడిన రాష్ట్రం

3) ప్రగతిపథంలో ఉన్న రాష్ట్రం　　4) అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రం

**136.** ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల మానసిక వికాసానికి దోహదం చేస్తోన్న పథకం ఏది?

1) విద్యాంజలి　　2) సర్వశిక్షా అభియాన్

3) రాష్ట్రీయ గోఖుల్ మిషన్　　4) సుమాంజలి

**137.** ప్రధాని నరేంద్ర మోదీ సెప్టెంబరు, 2014లో ప్రకటించిన మేకిన్ ఇండియా పథకం ఉద్దేశం?

1) దేశంలో భారీ స్థాయిలో పరిశ్రమలు స్థాపించడం.

2) ప్రపంచంలోనే మన దేశాన్ని భారీ ఉత్పత్తి కేంద్రంగా మార్చి ఉపాధి అవకాశాలు పెంచడం

3) భారత్‌లో నిరుద్యోగాన్ని పూర్తిగా నివారించడం.

4) ప్రచ్ఛన్న నిరుద్యోగాన్ని రూపుమాపడం.

**138.** Industrial Finance Corporation of India (IFCI) కి సంబంధించి సరికాని అంశం ఏది?

1) ఇది రాష్ట్రస్థాయి వరకు మాత్రమే ఏర్పాటు చేసిన పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు.

2) దీన్ని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చారు.

3) ప్రభుత్వ, ప్రైవేట్, సహకార సంస్థలకు ఇది రుణాలను ఇస్తుంది.

4) పైవన్నీ

**139.** కిందివాటిలో మహారత్న పరిశ్రమ కానిదాన్ని గుర్తించండి.

1) BHEL　　2) CIL　　3) GAIL　　4) NLC

**140.** సుకన్య సమృద్ధి యోజనను ఎప్పుడు ప్రారంభించారు?

1) 2015, ఫిబ్రవరి 22　　2) 2015, మార్చి 22

3) 2015, జనవరి 22　　4) 2015, మే 22

**141.** స్థూల, స్థిర మూలధన వినియోగాన్ని కింది ఏవిధంగా పేర్కొనవచ్చు?

1) స్థిర మూలధనం　　2) తరుగుదల　　3) చర మూలధనం　　4) విధి యోగం

**142.** ఖాయిలాపడ్డ పరిశ్రమలకు విత్త సహాయాన్ని అందించడానికి ఏర్పాటు చేసిన సంస్థ ఏది?

1) ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

2) స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్

3) ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

4) ఇండస్ట్రియల్ రీకన్‌స్ట్రక్షన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**143.** దేశంలో ఆర్థిక సంస్కరణల అమల్లో ఉన్న అంశాలు ఏవి?

ఎ) ప్రైవేటీకరణ　　బి) ప్రపంచీకరణ　　సి) సరళీకరణ　　డి) వ్యవసాయీకరణ

1) ఎ, బి మాత్రమే సరైనవి　　2) సి, డి మాత్రమే సరైనవి

3) ఎ, బి, సి మాత్రమే సరైనవి　　4) ఎ, బి, డి మాత్రమే సరైనవి

**144.** ఆర్థిక సంస్కరణలను అమలు చేయడం వెనుక ఉన్న లక్ష్యాల్లో అసత్యమైందేది?

1) ఆదాయాభివృద్ధి
2) ధరల అస్థిరత్వం
3) ఎగుమతుల వృద్ధి
4) ప్రైవేటీకరణ వృద్ధి

**145.** 2000 – 15 మధ్య భారత దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల ప్రవాహాల్లో మొదటి రెండు స్థానాల్లో ఉన్న రంగాలు ఏవి?

1) నిర్మాణ, కంప్యూటర్ రంగాలు
2) నిర్మాణ, సేవా రంగాలు
3) సేవ, టెలికమ్యూనికేషన్ రంగాలు
4) సేవ, నిర్మాణ రంగాలు

**146.** వ్యవసాయ పరపతిని నియంత్రించేది ఏది?

1) నాబార్డ్
2) కేంద్ర వ్యవసాయ శాఖ
3) భారత రిజర్వు బ్యాంకు
4) కేంద్ర సహకార బ్యాంకు

**147.** వ్యవస్థాపూర్వక నిరుద్యోగాన్ని ఏమని భావించవచ్చు?

1) బహిరంగ నిరుద్యోగిత
2) దీర్ఘకాలిక నిరుద్యోగిత
3) బహిరంగ నిరుద్యోగిత, దీర్ఘకాలిక నిరుద్యోగిత
4) అసంఘటిత నిరుద్యోగిత

**148.** ఏ రాష్ట్రంలో గంగానదిపై వంతెన నిర్మాణానికి ఆసియా అభివృద్ధి బ్యాంకు 500 మిలియన్ డాలర్ల సహాయాన్ని ప్రకటించింది?

1) బిహార్
2) ఉత్తరాంచల్
3) పశ్చిమ్ బంగ
4) అసోం

**149.** ఏదైనా దేశం అభివృద్ధి చెందితే ఆ దేశ స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయరంగం వాటా తగ్గుతూ వస్తుంది. భారతదేశ స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా కింది ఏయే సంవత్సరాల మధ్య తగ్గింది?

1) 1960 – 61, 1970 – 71
2) 1980 – 81, 1990 – 91
3) 2000 – 01, 2008 – 09
4) 1990 – 91, 2000 – 02

**150.** భారతదేశంలో అతిపెద్ద ప్రైవేట్ రంగం ఏది?

1) విద్యుత్
2) వ్యవసాయం
3) తపాలా
4) రవాణా

## జవాబులు

1-4; 2-1; 3-1; 4-3; 5-4; 6-3; 7-4; 8-1; 9-4; 10-1; 11-2; 12-1; 13-4; 14-1; 15-2; 16-1; 17-3; 18-4; 19-4; 20-3; 21-2; 22-3; 23-2; 24-4; 25-3; 26-4; 27-3; 28-1; 29-4; 30-4; 31-2; 32-1; 33-3; 34-3; 35-3; 36-1; 37-4; 38-2; 39-3; 40-3; 41-2; 42-3; 43-4; 44-1; 45-2; 46-2; 47-4; 48-2; 49-1; 50-3; 51-2; 52-3; 53-1; 54-4; 55-2; 56-1; 57-1; 58-3; 59-4; 60-1; 61-2; 62-4; 63-1; 64-3; 65-4; 66-4; 67-3; 68-1; 69-4; 70-2; 71-4; 72-2; 73-2; 74-4; 75-4; 76-3; 77-3; 78-1; 79-3; 80-2; 81-3; 82-4; 83-3; 84-4; 85-4; 86-3; 87-2; 88-2; 89-2; 90-1; 91-2; 92-3; 93-2; 94-2; 95-2; 96-2; 97-4; 98-3; 99-4; 100-2; 101-4; 102-3; 103-4; 104-2; 105-3;106-3; 107-4; 108-3; 109-3; 110-3; 111-3; 112-4; 113-4; 114-3; 115-1; 116-3; 117-2; 118-3; 119-2; 120-3; 121-2; 122-3; 123-3; 124-3; 125-2; 126-4; 127-3; 128-4; 129-2; 130-1; 131-1; 132-4; 133-1; 134-3; 135-2; 136-1; 137-2; 138-1; 139-4; 140-3; 141-2; 142-4; 143-3; 144-2; 145-2; 146-1; 147-3; 148-1; 149-4; 150-2.

**(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తిరుపతిలోని శ్రీ ప్రజ్ఞా అకాడెమీకి చెందిన నిపుణులు రూపొందించారు.)**